నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

సోమవారం | డిసెంబర్ 11, 2023 | www.navatelangana.com

నిలకడగా.. ఎస్సారెస్పీ నీటిమట్టం



నవతెలంగాణ-నిజామాబాద్

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని ఎస్సారెస్పీ నీటిమట్టం నిలకడగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు(90.3 టీఎంసీలు) కాగా.. ప్రస్తుతం 1088.70 అడుగుల(78.661 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు తెలిపారు. అయితే గతేడాది ఇదే రోజు 1091 అడుగుల(90.313 టీఎంసీల) నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుంచి ఆదివారం వరకు ఎగువ ప్రాంతాల నుంచి 200.682 టీఎంసీల నీరు వచ్చి చేరగా.. దిగువకు 142.591 టీఎంసీల నీరు విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు.

నేడు ప్రజావాణి



నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేటి సోమవారం నుంచి పున:ప్రారంభిస్తున్నట్టు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేశామని తెలిపారు. ప్రస్తుతం శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున నేటి నుంచి కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశం మందిరంలో ఉదయం 10.30 గంటల నుండి ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ వినతులను అధికారులకు అందజేసి పరిష్కారం పొందవలసినదిగా కలెక్టర్ సూచించారు.

ఊపిరి ఆడట్లే..



కెమికల్ ఫ్యాక్టరీల నుంచి అర్ధరాత్రి విషవాయువుల విడుదల

- పక్కనే ఉన్న గురుకులంలో వాసన భరించలేకపోతున్న విద్యార్థులు
- శ్వాసకోస వ్యాధులు తలెత్తే అవకాశం..
- ఫిర్యాదు చేసినా పట్టని పొల్యూషన్ బోర్డు
- విద్యార్థులకు తీవ్ర అవస్థలు
- కొత్త ప్రభుత్వమైనా చర్యలకు ఉపక్రమించేనా..?

నవతెలంగాణ-భిక్కనూర్

కెమికల్ ఫ్యాక్టరీలు.. ముక్కుపచ్చలారని చిన్నారులకు జీవితాలకు ప్రాణసంకటంగా మారాయి. అర్ధరాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా తమ విషవాయువులను గాల్లోకి విడుదల చేస్తుండటంతో.. పక్కనే ఉన్న గురుకులం విద్యార్థులు ఆ దుర్వాసనతో ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో పలువురు విద్యార్థులు తరుచూ అనారోగ్యానికి గురవుతున్నారు. శ్వాసకోస సమస్యలు తలెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. సంబంధిత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు స్థానికులు మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మారడంతో కొత్త ప్రభుత్వమైనా చర్యలు తీసుకొని విద్యార్థులకు ఉపశమనం కల్పిస్తుందా అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు మండలం సుమారు 7 కెమికల్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. జంగంపల్లి గ్రామం సమీపంలో 44వ జాతీయ రహదారికి ఆనుకొని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల కొనసాగుతుంది. ఇందులో 460 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కామారెడ్డి నుంచి హైదరాబాద్ వెళ్లే దారిలో ఎడమవైపు గురుకులం ఉంటే.. కుడి వైపు మూడు కెమికల్ కంపెనీలు ఉన్నాయి. ఆ కెమికల్ ఫ్యాక్టరీలు పొద్దంతా తమ కార్యకలాపాలు నిర్వర్తిస్తూ.. కంపెనీ నుంచి వెలువడే విషవాయువులను అర్ధరాత్రి వేళ గుట్టుచప్పుడు కాకుండా గాల్లోకి విడుదల చేస్తున్నాయి. దీంతో వాటి పక్కనే ఉన్న గురుకులం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

ఉదయం వేళ గప్‌చుప్..

ఈ కెమికల్ కంపెనీలు ఉదయం సమయంలో ఎలాంటి పొల్యూషన్ బయటకు వదలడం లేదు. అర్ధరాత్రి సమయంలో సుమారు 2 గంటల నుండి 5 గంటల ప్రాంతంలో కంపెనీ నుండి కెమికల్ పొల్యూషన్ బయటకు వదలడం కారణంగా మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనకు ఊపిరి ఆడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కనీసం నిద్ర కూడా సరిగా పోలేకపోతు న్నారు. శ్వాసకోస వ్యాధులకు గురవుతున్నారు. ఇదే విధంగా కొనసాగితే.. భవిష్యత్తులో తీవ్ర అనారోగాలకు గురయ్యే అవకాశం ఉంది.

ముక్కుమూసుకు వెళ్లాల్సిందే..

పాఠశాలకు సమీపంలో ఉన్న రాఘవ లైఫ్ సైన్స్, బేసిస్ కెమికల్ కంపెనీల ద్వారా ఎక్కువ పొల్యూషన్ వెలువడుతున్నట్టు స్థానికులు పేర్కొంటున్నారు. అర్ధరాత్రి సమయంలో పొల్యూషన్ కారణంగా ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులు ఆరోపిస్తున్నారు. సమీపంలోని గ్రామస్తులు సైతం కెమికల్ వాసన రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలుమార్లు కంపెనీలకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు.

ఫిర్యాదు చేసినా పట్టింపులేని అధికారులు

ప్రస్తుతం కెమికల్ కంపెనీల ద్వారా వెదజల్లే పొల్యూషన్ కారణంగా విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా.. భవిష్యత్తులో కెమికల్ పొల్యూషన్ పీల్చిన కారణంగా శ్వాస సంబంధించిన అనారోగ్య పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వైద్యులు తెలుపుతున్నారు. పాఠశాల నుండి ఉపాధ్యాయులు కంపెనీ యాజమాన్యాలకు పలుమార్లు తెలియజేసిన పొల్యూషన్ ను కంట్రోల్ చేయడం లేదని పాఠశాల యాజమాన్యం తెలిపారు. అర్ధరాత్రి వదులుతున్న కెమికల్ వాసన భరించలేక విద్యార్థులు అవస్థలు పడుతున్న నివారణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు సైతం మా పిల్లలు ఇందులో లేరు కదా, మాకు ఏమి సంబంధం అన్నట్టు వ్యవహరిస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏదో తూతూ మంత్రంగా ఉదయం వేళ వచ్చి పొల్యూషన్ లేదని చూపడం పలు అనుమానాలకు తావు ఇస్తుంది. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం కొలువు దీరిన నేపథ్యంలో.. ఇప్పుడైనా అధికారులు చర్యలకు ఉపక్రమించేనా అని స్థానికులు కోరుతున్నారు.



జంగంపల్లిలో జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల..



దానికి ఎదురుగా గల కెమికల్ ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న విషవాయువులు

రాత్రి సమయంలో వాసన భరించలేకపోతున్నాం

గురుకుల విద్యార్థి ఆవేదన

అర్ధరాత్రి సమయం నుండి తెల్లవారే జాము వరకు కెమికల్ కంపెనీల నుండి వచ్చే వాసన భరించలేకపోతున్నాము. రాత్రంతా నరకమే. చదువుమీద దృష్టి పెట్టలేకపోతున్నాం. మా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు చర్యలు తీసుకోవాలి. వాసన రాకుండా చూడాలి. లేకుంటే గురుకులాన్ని ఇక్కడి నుంచి తరలించాలి.

వాసన రాకుండా చర్యలు తీసుకోవాలి

సత్యనాథ్ రెడ్డి. ఆర్‌సిఓ

పాఠశాలకు సమీపంలో ఉన్న కెమికల్ కంపెనీ యాజమాన్యం పొల్యూషన్ కంట్రోల్ చేసి వాసన రాకుండా చర్యలు తీసుకోవాలి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారుల విద్యార్థుల జీవితాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు చేపట్టాలి. రాత్రి వేళ వెలువడుతున్న విషవాయువులతో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

సాగు షురూ

- వరినాట్లు ప్రారంభం.. యాసంగి పనులు ప్రారంభించిన రైతులు

నవతెలంగాణ-లింగంపేట్



జల్దిపల్లిలో వరి నాట్లు వేస్తున్న మహిళలు

యాసంగి సాగుకు రైతులు సన్నద్ధమైయ్యారు. పలు చోట్ల పనులు ప్రారంభించారు. దుక్కులు దున్ని నారు పోసి నాట్లు వేయడం ప్రారంభిం చారు. యాసంగిలో వరి నాట్లు ప్రారంభమయ్యాయి. ధాన్యం కొనుగోలు పూర్తవుతున్న తరుణంలో రైతులు తమ బోరు బావుల వద్ద నవంబర్ నెలలో వరి నారుమల్లు వేశారు. ప్రస్తుతం నాట్లు వేస్తున్నారు. మండలంలోని జల్లిపల్లి, భవానిపేట్, పోల్కంపేట్, లింగంపల్లి, శెట్టిపల్లి సంగారెడ్డి, బోనాల్, మంబోజి పేట, గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో ముందస్తుగా వరి నారుమల్లు వేసిన రైతులు వరి నాట్లు మొదలుపెట్టారు. యాసంగిలో బోరు బావుల వద్ద చెరువు ఆయకట్టు ప్రాంతాల్లో 25 వేల ఎకరాలకు పైగా వరి నాట్లు వేయనున్నట్టు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. మొన్నటి వరకు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో మహిళలకు నెలరోజుల పాటు పని దొరికింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి నాటినుండి కూలీలకు పనులు లేకపోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నారు. దీంతో వరి నాట్లు ప్రారంభం కావడంతో కూలీలు వరి నాట్లు వేయడానికి వెళుతున్నారు. ఖరీఫ్ సీజన్లో కూలీలకు 500 రూపాయలు కూలి ఉండేది. ప్రస్తుతం యాసంగిలో వరి నాట్లు ప్రారంభం కావడంతో 300 నుంచి 400 వరకు కూలీలకు ఇస్తున్నారు. వరి నాట్లు ఊపందుకున్నట్లయితే కూలీల కొరత ఏర్పడి.. వారికి డిమాండ్ నెలకొనే అవకాశం ఉంది. అందుకే ముందస్తుగా వరి నాట్లు వేయడంతో 300 నుంచి 400 కి కూలీలకు చెల్లిస్తున్నారు. మరో 15 రోజులు అయితే వరి నాట్లు ఉప్పందుకొనే అవకాశాలున్నాయి.

రూ.15 కోట్లకు వ్యాపారీ కుచ్చుటోపి

బాధితుల్లో ఎక్కువ సంఖ్యలో రైతులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఒక విత్తన దుకాణం, సిమెంట్ దందాను నడిపించే వ్యక్తి రూ.15కోట్లకు ఐపీ పెట్టాడు. తాను వ్యాపారాల్లో నష్టపోయానంటూ ఐపీ పెట్టినట్టు తెలిసింది. ఈ వ్యాపారి డిచ్‌పల్లిలో కొన్నేండ్ల నుంచి వివిధ దుకాణాలు నడిపించడంతో అతనిని నమ్మిన కొంత మంది డబ్బులు ఇచ్చారు. కాగా వ్యాపారి ఐపీ పెట్టడంతో సుమారు 364 మంది నోటీసులు అందుకున్నట్టు తెలిసింది. ఇందులో ఎక్కువ మంది రైతులు ఉండడం గమనార్హం. పంటలు పండించిన డబ్బులను నమ్మి వ్యాపారి చేతికి ఇస్తే ఐపీ పెట్టడంతో ఆందోళన చెందుతున్నారు. ఒక్కొక్కరికి రూ.5 లక్షల నుంచి రూ.50లక్షల వరకు డబ్బులు ఇవ్వాల్సిన వ్యాపారి ఐపీ పెట్టడంతో ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారు. వ్యాపారి కుమారుడు ఇంజినీర్ అని, బిల్డర్గా వ్యవహరిస్తున్నట్టు తెలిసింది. స్థానిక మండల కేంద్రంలోని ఓ కల్యాణ మండపం కూడా అద్దెకు తిసుకోని నడుపుతున్నాట్టు సమాచారం. రూ.కోట్ల ఆస్తులు ఉన్న వ్యాపారి రూ.15కోట్లకు ఐపీ పెట్టడంతో ఏం జరిగింటుందోనని మండల వ్యాప్తంగా చర్చ జరుగుతున్నది. నోటీసులు అందుకున్న వారిలో వ్యాపారి బంధువులు కూడా ఉండడం గమనార్హం. బాధితులంతా కలిసి పోలీసులను కలవనున్నట్టు సమాచారం. తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

బస్టాండ్ కిటకిట

- మహిళా ప్రయాణికులతో కిటకిటలాడిన కామారెడ్డి బస్టాండ్
- ఉచిత ప్రయాణం పట్ల హర్షం

నవతెలంగాణ-కామారెడ్డి



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ఆదివారం మహిళా ప్రయాణికులతో కిటకిటలాడింది. సాధారణ రోజుల్లో ఆదివారాల్లో బస్టాండ్ ప్రయాణికులు లేక బోసిపోయేది. అయితే ఉచిత ప్రయాణం అమల్లోకి రావడంతో దగ్గరి వారిని కలిసి.. పథకం అమలు పరిశీలించేందుకు ఎక్కువ మంది మహిళలు ఆసక్తి కనబరిచారు. ఆదివారం సెలవు రోజు కావడంతో మహిళలు తరలివచ్చారు.

మా రూట్లో బస్సు వేయడం లేదని ప్రయాణికులు ఆగ్రహం



బస్సు కోసం అడుగుతున్న మహిళలు

కామారెడ్డి నుండి గుండారం, ఆర్గొండ, మెదక్ వెళ్లే రూట్లో ఉదయం 8 గంటల నుండి 11 గంటలు దాటినా బస్సు రావడం లేదని ఆ రూట్‌లో వెళ్లే ప్రయాణికులు కామారెడ్డి కొత్త బస్టాండ్ విచారణ కౌంటర్ వద్దకు వెళ్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచితమని చెప్పి మమ్మల్ని మూడు గంటల దాటిన మా రూట్లో బస్సు వేయక ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గంటకు గంట 30 నిమిషాలకు బస్సు ఉండేదని ప్రస్తుతం బస్సు కూడా ఉండటం లేదన్నారు.

ఆటోలకు తగ్గిన గిరాకీ

మహాలక్ష్మి పథకం ఆటోవాలలపై తీవ్ర ప్రభావం చూపుతున్నట్టు ఆటోడ్రైవర్‌లు వాపోతున్నారు. గతంలో చుట్టుపక్కల గ్రామాలకు, మండల కేంద్రాలకు ఆటోలను తిప్పేవారమని, కానీ ప్రస్తుతం గిరాకీ ఉండటం లేదని వారు వాపోతున్నారు. తమను కూడా ఆదుకోవాలని కోరుతున్నారు.

చికెన్.. కిలో రూ.100

- బారులు తీరిన ప్రజలు

నవతెలంగాణ-నిజామాబాద్



బారులు తీరిన కొనుగోలుదారులు

నగరంలో రెండు చికెన్ సెంటర్‌ల నిర్వాహకులు ఆఫర్ ప్రకటించడంతో ప్రజలు బారులు తీరారు. అర్బన్‌లో ధన్‌పాల్ సూర్యనారాయణ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఓ చికెన్ సెంటర్ నిర్వహకుడు కిలో చికెన్ రూ.100 కే ఇస్తానని ప్రకటించాడు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో మరో చికెన్ సెంటర్ నిర్వహకుడు సైతం ఇదే విధంగా ఆఫర్ ప్రకటించారు. దీంతో రెండు దుకాణాల్లో చికెన్ తీసుకునేందుకు పలువురు వినియోగదారులు ఉత్సాహం చూపారు. ఒక్కరికి రెండు కిలోల లిమిట్ పెట్టడం గమనార్హం.

సమ్మెబాటలో గ్రామీణ తపాల ఉద్యోగులు

- ఈ నెల12 నుంచి పోరుబాట
- కనీస వేతనం, 8 గంటల పని వేళలు అమలుకు డిమాండ్

నవతెలంగాణ-ఆర్మూర్



తపాల శాఖలో గ్రామీణ ఉద్యగులు సమ్మె బాట పట్టనున్నారు. 8 గంటల పని విధానం, కనీస వేతనం అమలు, ఇతర సమస్యలు పరిష్కారం కోసం పోరుబాటను ఎంచుకున్నారు. ఈ నెల 12వ తేదీ నుంచి గ్రామీణ తపాల శాఖ ఉద్యోగులు సమ్మె బాట పట్టనున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోం కేంద్ర సంఘాలు కేంద్ర ప్రభుత్వంతో ప్రయత్నించినప్పటికీ డిమాండ్లు నెరవేర్చే సూచనలు కనబడకపోవడం వలన నిరవేదిక సమ్మె తప్ప వేరే మార్గం లేకపోవడంతో నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్టు స్పష్టం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో బ్రాంచ్ పోస్టుమాస్‌లు స్టాంపుల విక్రయంతో పాటు పోస్టులను ఇంటింటికీ అందజేయడం, పోస్టులు స్వీకరించడం ఇతర కార్యాకలాపాలు నిర్వహిస్తూనే పోస్టుమాస్టర్‌లకు సహకారం అందిస్తుంటారు. ఇంత చేస్తున్నా తమకు కనీస వేతనాలు, పని గంటలు అమల్లో లేవని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తమ పని వేళలను 8 గంటలకు నిర్ణయించాలని, పెన్షన్ తో పాటు అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని, టిఆర్సీఎ రేషనల్ ఫిక్సేషన్ సహా కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని కోరుతున్నారు. రెగ్యులర్ ఎంప్లాయిస్ కు ఇచ్చినట్లు వెయిటేజి, ఇంక్రిమెంట్స్ సీనియర్స్ కు ఇవ్వాలని, 12, 24, 36 సంవత్సరాలు పూర్తి చేసిన వారికి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్ 5 లక్షలకు పెంచాలని, డిపార్ట్‌మెంట్ స్టాఫ్‌తో సమానంగా జిడీఎస్‌లకు గ్రాట్యూవిటీ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

డిమాండ్‌లు..

-పెయిడ్ లీవ్స్ 180 రోజుల వరకు దాచుకొని నగదుగా మార్చుకొనే సౌకర్యం కల్పించాలి.

-జీడీఎస్ కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలి.

లిపెన్షన్ కాంట్రిబ్యూషన్ 3 శాతం నుంచి 10 శాతానికి పెంచి రిటైర్డ్ జీడీఎస్ లకు హడాక్ పెన్షన్ మంజూరు చేయాలి.

-ఇన్ సెంటీవ్స్ /కమీషన్ పద్ధతులు రద్దు చేసి ప్రతీ పనిని వర్క్ లోడ్ లోకి తీసుకోవాలి.. సమాన పనికి సమాన వేతనం చెల్లించి జీడీఎస్‌ల 5 గంటల పనికి సెకండ్ టిఆర్,సిఎ ఇవ్వాలి.

-అలాగే వార్షిక ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి. బిజినెస్ టార్గెట్‌ల పేరుతో జీడీఎస్ లను వేదించే పద్ధతులను సొంత మొబైల్ ఫోన్ లను ఉపయోగించాలనే ఒత్తిడిని ఆపివేయాలి.

-ఫెస్ బుక్, ఇన్ స్టాగ్రామ్ లాంటి సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంలను అనుసరించాలని బలవంత పెట్టకూడదు.

-సేవలను విస్తృతం చేయడానికి సత్వరంగా అందించడానికి ఆర్ఐసిటి డివైజ్ లను ఉపసంహరించి ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్స్ , బ్రాడ్ బ్యాండ్ నెట్ వర్క్‌లు బ్రాంచ్ పోస్టాఫీసులకు ఇవ్వాలి.

న్యాయమైన డిమాండ్‌లు నెరవేర్చాలి



నినాదాలు చేస్తున్న యూనియన్ ప్రతినిధులు

మా న్యాయమైన డిమాండ్‌లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని సబ్ డివిజన్ తపాల ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కోరారు. ఆదివారం ఆర్మూర్ పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మంథిని బీపీఎం ఎ.లింబాగౌడ్, ఆర్మూర్ సబ్ డివిజన్ అధ్యక్షులు మచ్చర్ల బీపీఎం ఎం.రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెర్కిట్ బీపీఎం పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. 8 గంటల పనివిధానం అమలు చేసి, పనికి తగ్గ వేతనం చెల్లించాలని, తదితర డిమాండ్‌లు నెరవేర్చాలని కోరారు. డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే నిరవధిక సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని 20 ఎస్ వోల బీపీఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.

షబ్బీర్ ఇట్లో పనిచేస్తున్న ఉద్యోగులు

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వ వేతనాలు తీసుకుని షబ్బీర్ అలీ ఇంట్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ అలీ ఇంట్లో నాయక్ అనే విద్యుత్ శాఖ ఉద్యోగి 18 సంవత్సరాలుగా పని చేస్తున్నారని, ఆయనకు జీతం నెలకి లక్షన్నర ఉంటుదని, శాబజ్ అనే మైనారిటీ శాఖ ఉద్యోగి 15 సంవత్సరాలుగా షబ్బీర్ అలీ ఇంట్లో పని చేస్తున్నారని, ఆయన జీతం లక్ష రూపాయల పైనే ఉంటుందని అన్నారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఓడిన వ్యక్తి ఇంట్లో ఈ ప్రభుత్వ ఉద్యోగులు ఏ హోదాలో షబ్బీర్ ఇంట్లో పని చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ లెక్కన వీళ్ల జీతాలద్వారా ఇప్పటికి రెండుకోట్లపైనే ప్రజా ధనం వృధా చేసినట్టు కాదా.. అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, మాణిక్ టాకుర్లు షబ్బీర్ అలీ ఇంటికి పోయినప్పుడు ఈ ఉద్యోగస్తులు టీ ఇచ్చి ఉంటారని అన్నారు. ముఖ్యమంత్రి ఇకనైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ ఉద్యోగులు సైతం పలువురి ఇండ్లల్లో పని చేస్తున్నారని, వారి వివరాలు కూడా తెలుసుకుంటామని తెలిపారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీని స్వాగతిస్తున్నాం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని స్వాగతిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త అన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్య సాయం వ్యయం రూ.10 లక్షలకు పెంపు పథకాన్ని ఆస్పత్రి వైద్యాధికారులతో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ బారిన పడిని వారిని ఆదుకోలేదని, వారిని ఆదుకొని ఉంటే ఎంతో మందికి ఒక ఆశ్రయం కల్పించినట్టు ఉంటుండే కానీ ఇక్కడ బి ఆర్ ఎస్ ప్రభుత్వం దాన్ని తుంగలో తొక్కిందని అన్నారు. కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఇక్కడ అమలు చేయాలని కోరినా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. ఒక వేళ పట్టించుకోని ఉంటే ఆ రోజు కోవిడ్ కాకుండా మిగితా వ్యాధులకు ఉపయోగపడుతుండే అటువంటి తప్పులను ఈ ప్రభుత్వం చెయ్యవద్దని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకానికి 60 శాతం నిధులు అందజేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సాయం ఎక్కువగా ఉన్నా.. కనీసం మోడీ ఫొటో పెట్టకపోవడం విచారకరమని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరవృతం కాకుండా చూసుకోవాలని అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పేదలను కాపాడుతున్నట్టు తెలిపారు. ఇక్కడ మాత్రం పేర్లు మార్చి పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం అయినా పేదల కోసం పని చేయాలని ఆకాంక్షించారు. కేంద్రం నిధులతోనే రాష్ట్రాలు అభివృద్ధి జరుగుతాయని అన్నారు. అధికారులు వెంటనే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కేంద్రం ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారం అవసరం ఉన్న తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ సుదర్శన్, డిప్యూటీ సూపరింటెండెంట్ బాలరాజ్ బీజేపీ కార్పోరేటర్‌లు, నాయకులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఉద్యోగులు

ఆదివారం ఆటవిడుపు

- ఓపెన్ జిమ్‌లో సందడి చేసిన చిన్నారులు



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో ఓపెన్ జిమ్ ఏర్పాటుతో ఆదివారం చిన్నారులు సందడి చేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ కోనపత్రి కవిత కాశిరాం మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి కృషితో పలు అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు.

పట్టణంలో స్వచ్ఛ కాలనీ కార్యక్రమం



నవతెలంగాణ ఆర్మూర్

పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 25వ ఆదివారం స్వచ్ఛ కాలనీ, సమైక్య కాలనీ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, కాలనీ వాసులు కాలనీలోని సామాజిక భవనం పక్కన రోడ్డుపై ఉన్న చెట్ల కొమ్మలను కట్టర్‌తో కత్తిరించారు. ముళ్ల పొదలను, పిచ్చి మొక్కలను తొలగించారు. దాదాపు గంట పాటు నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గోసికొండ అశోక్, ప్రధాన కార్యదర్శి బి.కమలాకర్, కోశాధికారి సత్యనారాయణ గౌడ్, కార్యదర్శులు కొంతం రాజు, సాయన్న, ఆలయ కమిటీ కోశాధికారి ఎర్ర భూమయ్య, ఎల్టీ కుమార్, రవి, భాజన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా పడిన ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రస్తుతం యధావిధిగా ప్రతి సోమవారం కొనసాగిస్తామని అన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

క్రీడాకారిణికి అండగా..

- దత్తత తీసుకున్న కుటుంబం



నవతెలంగాణ-ముప్కాల్

2015 నుంచి ఇప్పటివరకు 13 సార్లు 'నేషనల్ స్థాయి' లో ఖోఖో ఆడి పలు అవార్డులు, రివార్డులు సొంతం చేసుకొని పలువురి ప్రశంసలు పొందిన క్రీడాకారిణిని దత్తత తీసుకోవడానికి ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన ఒక కుటుంబం ముందుకు వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. మెండోరా మండల కేంద్రానికి చెందిన సామంతి సంధ్య క్రీడాకారిణికి ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన ఉదయ్ కిరణ్ రెడ్డి ఆర్థిక చేయూతను అందిస్తూ దత్తత తీసుకున్నట్టు కబడ్డీ అసోసియేషన్ జిలా ఉపాధ్యక్షులు కె.గంగాధర్ తెలిపారు. ప్రస్తుతం క్రీడాకారిణి ఆర్మూర్ పట్టణంలోని ఒక కళాశాలలో వ్యాయామ ఉపాధ్యాయ (పీఈటి) కోర్స్‌లో శిక్షణ పొందుతున్నట్లు పేర్కొన్నారు. ఆ కోర్సుకు, మున్ముందు అమ్మాయి పైచదువులకు పూర్తి బాధ్యతలను ఉదయ్ కిరణ్ రెడ్డి చూసుకోవడం జరుగుతుందన్నారు. అమ్మాయి కుటుంబ సభ్యులు దత్తత తీసుకున్న ఉదయ్ కిరణ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజయ్య, పీడీ రాజ్ కుమార్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్, కబడ్డీ క్రీడాకారులు మోతే గంగారెడ్డి, టి.సాయన్న, పీఈటీలు శ్రీకాంత్, మధు, అశోక్ రెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

- నూతన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వనికి శుభాకాంక్షలు
- ఏఐఎస్‌బీ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్‌గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ (ఏఐఎస్‌బీ) జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్లో ఉన్న 5,300 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలను మెరుగు పరిచి కార్పొరేట్ వ్యవస్థను అంతం చేయాలని తెలిపారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళకి సొంత పక్క భవనాలనూ నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని, తెలంగాణకూ ఆత్మగౌరవం అయిన తెలంగాణ యూనివర్సిటీని అభివృద్ధి చేసి కొత్త కోర్సులు తీసుకూరావాలని కోరారు. తెలంగాణ యూనివర్సిటీలో బీటెక్ కాలేజ్‌ను ఏర్పాటు చేయాలని నూతన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ముప్కాల్

మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం అయినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక పోలీసులు వివరాల ప్రకారం.. ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో మెండోరా మండలం వెల్గటూర్ తండాకు వెళ్లే మార్గమధ్యంలోని వ్యవసాయ పంట భూముల్లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. నెల రోజులుగా పడి ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహానికి సంబంధించిన ఆనవాళ్లను సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు నల్ల చొక్క, బ్లూ కలర్ లుంగీ ధరించినట్లు ఎస్ఐ భాస్కరా చారి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాల్కొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని అన్నారు. ఆనవాళ్లు తెలిసిన వెంటనే పూర్తి సమాచారం అందిస్తామన్నారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ



నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవింద్ పెట్ గ్రామంలో హనుమాన్ ఆలయంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన వేద పండితులు శ్రీరామ శర్మ అయ్యప్ప స్వామి జన్మ విశిష్టతను, ధర్మం, నీతి నిజాయితీ, న్యాయం ప్రాముఖ్యతను వివరించారు. గ్రామానికి చెందిన 19వ సారి మాలాధారణ చేసిన నోముల నవీన్ రెడ్డి, 18 సారి మాలాధారణ చేసిన దోస్‌పాల్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డివిజన్ లోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణానికి చెందిన రేణుక జ్యువెలర్స్ యజమాని గణేష్ వారు తయారు చేయించిన శ్రీ అయ్యప్ప పూజ విధానం పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో గురుస్వాములు నాగేష్ శర్మ పెంట జలంధర్, వడ్ల శ్రీనివాస్, లక్కారం నితిన్, దత్తు, నలంద ప్రసాద్, సర్పంచ్ బండమీది జమున గంగాధర్, పిఏసీఎస్ చైర్మన్ బంటు మహిపాల్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణంలోని సిద్దుల గుట్ట అయ్యప్ప స్వామి దేవాలయం ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు . అయ్యప్ప ఆలయ నిర్మాణ కర్త అయ్యప్ప శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానంలో స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చిన

రెండు రోజుల్లోనే రెండు పథకాలు

- ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ఎమ్మెల్యే, అధికారుల ప్రయాణం

నవతెలంగాణ- డిచ్‌పల్లి

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ కార్డు హామీలను అధికారంలోకి వచ్చిన రేండు రోజుల్లోనే అమలు చేసి చూపామని, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసి మొదటి సారి జిల్లాకు, నియోజకవర్గనికి రావడంతో ర్యాలీ అనంతరం అధికారికంగా డిచ్ పల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఎం.భూపతి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ప్రజలకు ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని వాగ్దానం చేశారని అన్నారు. డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా అదికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించామని పేర్కొన్నారు. మిగిలిన హామీ లను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని ఎవరికి ఎలాంటి అందోళన అవసరం లేదన్నారు. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్‌లో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్ అందిస్తారని చెప్పారు. ఇది మహిళా సాధికారతకు దోహదపడడంతో పాటు ఆర్టీసీ బస్సులో ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందని తెలిపారు. ప్రతి మహిళా ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని తెలిపారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ అధికారులు, నాగేష్ రెడ్డి, ఇమ్మడి గోపి,పోలసాని శ్రీనివాస్,మోత్కురి నవీన్ గౌడ్, అమృత పూర్ గంగాధర్, మునిపల్లి సాయరెడ్డి,ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్,గాడిల రాములు, కంచేట్టి గంగాధర్, డాక్టర్ శాదుల్లా, తారాచంద్ నాయక్, శ్యాంసన్, డాక్టర్ శ్రీనివాస్, సంతోష్ రెడ్డి, సుదకర్, దర్మగౌడ్, కంట్రోలర్ చందర్ నాయక్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



భూపతిరెడ్డిని గజమాలతో సన్మానించిన నాయకులు, అభిమానులు



ఉచిత బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డికి ఘన స్వాగతం ఘజమాలలతో సన్మానం

జిల్లా సరిహద్దు మండలంలోని చంద్రయాన్ పల్లిలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు భారీ ఎత్తున అడగడుగునా ఘన స్వాగతం పలికారు. గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఇందల్ వాయి టోల్ ప్లాజా వద్ద భారీ గజమాలలు, పూలమాలలు, బొకేలు, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. తిర్మన్‌పల్లిలో మాజీ ఎంపీటీసీ చింతల కిషన్, హబీబ్, మోహ్సిన్‌ల అధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. జగదాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు నాగపూర్ గేట్ సమీపన ఎన్ఎస్‌యూఐ యూత్ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ద్విచక్ర వాహనాలు, కార్లలో ర్యాలీగా డిచ్‌పల్లి స్టేషన్‌లో నుండి బస్టాండ్ చేరుకున్నారు. అధికారికంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ప్రారంభించారు. స్టేషన్ నడిపల్లి, ధర్మారం తదితరచోట్ల ప్రజలు సన్మానించారు. చంద్రాయన్‌పల్లి గ్రామం నుండి బర్దిపూర్ శివారులోని అమృత గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకు ప్రచార రథంలోనే ర్యాలీగా బయలుదేరి సమావేశానికి చేరుకున్నారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాహెర్ బిన్ హందాన్, కాటిపల్లి నాగేష్ రెడ్డి, రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోపి, మండలాల అధ్యక్షులు అమృత పూర్ గంగాధర్, మోత్కురి నవీన్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ కోరట్ పల్లి అనంద్, మోతిలాల్, దత్తు,బోర్వేల్ రాజేందర్ రెడ్డి, పోలసాని శ్రీనివాస్, డాక్టర్ శాదుల్లా,న్యాస రాజేశ్వర్, శ్యాంసన్, గుట్ట గంగాధర్, సుధాకర్, ఆశిశ్, ప్రొఫెసర్ విద్యా సాగర్ రావు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన

- ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అందరికీ వైద్యం.. రాజీవ్ ఆరోగ్యశ్రీ పోస్టర్లను అధికారులు, నాయకులు, సిబ్బంది లతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ 5 నుండి 10 లక్షలు పెంచడం జరిగిందని, ఎటువంటి జబ్బులు ఉన్న వారైనా ఆపరేషన్లు చేయించుకోవచ్చని అన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్ కుమార్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నాగరాజు, తహసిల్దార్ శ్రీకాంత్, వైద్యులు డాక్టర్ అమృత్ రామిరెడ్డి, అజయ్, సుమంత్, అపర్ణ నాయకులు కంచెట్టి గంగాధర్, జాగీర్దార్ శ్రీనివాస్, కౌన్సిలర్ పాలెపు లతా రాజు ,పెర్కిట్ దుగ్గి విజయ్, మామిడిపల్లి చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు బొకేను అందిస్తున్న ఆర్‌డీవో

ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి



హన్మత్ ఇబ్జిత్వర్ మృతదేహం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి గ్రామంలో ప్రమాదవశత్తు తుకారం హన్మత్ ఇబ్జిత్వర్ అనే వ్యక్తి ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఆదివారం ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నాందేడ్ జిల్లా నయగావ్ మండలం అంతర్గావ్ గ్రామానికి చెందిన తుకారం హన్మత్ ఇబ్జిత్వర్ బ్రతుకుతెరువు కోసం ఐదు సంవత్సరాల క్రితం చౌట్ పల్లికి వచ్చి కుటుంబంతో ఉంటున్నాడు. శనివారం వ్యవసాయ పొలంలో ట్రాక్టర్‌తో రోటవేటర్ చేస్తుండగా ప్రమాదవశాత్తుగా ట్రాక్టర్ బోల్తా పడి ట్రాక్టర్ కింద పడిపోవడంతో ఊపిరాడక చనిపోయాడు. మృతుని భార్య గోదావరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటా

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-మోర్తాడ్

కార్యకర్తలకు అండగా ఉండి ఎటువంటి కష్టం రానివ్వనని కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం మండలకేంద్ర శివారులోగల లలితా గార్డెన్స్‌లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓటమి పాఠం నేర్పిందని నైతికంగా గెలుపు మనదేనని, ఎన్నికల్లో మితిమీరిన ధన ప్రవాహం వల్ల ఓటమి మూటగట్టుకోవాల్సి వచ్చిందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అక్రమ ధన సంపాదన ప్రజలపై వెదజల్లి గెలిచిందని, అమాయక ప్రజలు డబ్బుకు మోసపోయారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అని, నియోజకవర్గంలో అభివృద్ధి బాధ్యతను తానే తీసుకుంటానని న్నారు. కార్యకర్తలు గ్రామాల్లో అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఎన్నికల్లో మోసం చేసిన దుష్టశక్తులను వదిలిపెట్టేది లేదని, అంతా ముఖ్యమంత్రికి తెలుసని, వాళ్ళ పని ఆయనే చూసుకుంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు అవిశ్రాంతంగా పనిచేసిన కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించే పనిలో కార్యకర్తలు నిమగ్నం కావాలన్నారు. గ్రామాల్లో ఎక్కడెక్కడ ఏ అభివృద్ధి పనులు చేయాలో గుర్తించాలని, అవసరమైన చోట అభివృద్ధి పనులను తెచ్చుకుందామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థలు, సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కార్యకర్తలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్

సేవా రత్న అవార్డు ప్రదానం



అవార్డు అందుకుంటున్న గాదరి లింగం

నవతెలంగాణ-నందిపేట్

అత్యుత్తమ సేవ కార్యక్రమాలు చేసినందుకుగాను మ్యాగ్నిల్ స్వచ్ఛంద సేవా సంస్థకు సేవారత్న అవార్డు దక్కింది. ఆదివారం సోషల్ జస్టిస్ ఫర్ హుమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలలో భాగంగా నందిపేట్ మండలం వెల్మల్ గ్రామానికి చెందిన మ్యాగ్నిల్ స్వచ్ఛంద సేవ సంస్థ-అధ్యక్షులు గాదరి లింగం ఈ అవార్డును అందుకున్నాడు. తమ సేవలను గుర్తించి అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జస్టిస్ ఫర్ వరల్డ్ హుమన్ రైట్స్ కౌన్సిల్, నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ కౌన్సిల్ రాష్ట్ర, జిల్లా చైర్మన్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

వీధి దీపాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వండి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని 3వ వార్డులో లే అవుట్ ప్లాట్లు పెట్టిన కొత్త కాలనీలో విధి దీపాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని సర్పంచ్ సక్కారం అశోక్ విద్యుత్ అధికారులను కోరారు. కొత్త కాలనీలో వీధి దీపాల కోసం స్తంభాలు వేసి, విద్యుత్ తీగలు అమర్చి 18 నెలలు గడుస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్‌స్తంభాలకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వీధి దీపాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సంవత్సరం నుండి విధి దీపాల లైన్‌లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం లేదని, కాలనీవాసులతో పాటు తను సర్పంచ్ గా ఎన్ని సార్లు విద్యుత్ అధికారులకు దరఖాస్తులు ఇచ్చిన విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఎందుకు స్పందించడం లేదని విద్యుత్ అధికారులను అడిగిన వివరణ ఇవ్వడం లేదని తెలిపారు. చీకట్లో ఉన్న కాలనీలో విద్యుత్ కనెక్షన్ ఇచ్చి కొత్త కాలనీవాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఇందుకు ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని సర్పంచ్ సక్కారం అశోక్ కోరారు.



స్తంభాలకు ఏర్పాటుచేసిన బల్బులు

తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు బాలయోగి మంగి రాములు మహారాజు అన్నారు . పట్టణంలోని నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం సిద్దుల గుట్ట నందు ఆదివారం ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ .. ప్రతి ఒక్క వ్యక్తి ప్రతిరోజు ధ్యానం చేయాలని తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని అన్నారు. సిద్దులగుట్టపై చక్కని ధ్యాన మందిరం నిర్మించడం చాలా గొప్ప విషయమని, ప్రతి ఒక్కరూ ఈ ధ్యాన మందిరాన్ని ఉపయోగించుకొని ప్రతిరోజు ధ్యానం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో పిఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయి కృష్ణారెడ్డి, ప్రముఖ ఇంజనీర్ శివ కాంత్ , సభ్యులు డాక్టర్ అమరవాజి శ్రీనివాస్, సుఖాల లక్ష్మణ్, కిష్టయ్య, దేవేందర్ రెడ్డి, కొత్తపల్లి రాజిరెడ్డి ,సీనియర్ పిరమిడ్ మాస్టర్ డాక్టర్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంగి రాములు మహారాజ్

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం


ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-భిక్కనూర్
మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో గ్రామానికి చెందిన గోసు శంకర్ అనారోగ్యం కారణంగా మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్‌రెడ్డి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ రాజు, పెంటయ్య, రమేష్, అశోక్, స్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి మండలంలో వరి నాట్లు ప్రారంభం



నవతెలంగాణ-ఎడపల్లి
మండలంలోని పలు గ్రామాలలో వరినాట్లు ప్రారంభమయ్యాయి. జైతాపూర్, జంలం, ధర్మారం, ఎడపల్లి రెవెన్యూ శివారులో రైతులు నాట్లు వేస్తున్నారు. బోరుబావులు కలిగి ఉన్న రైతులు ముందుగానే నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. గ్రామీణ ప్రాంత కూలీలే కాకుండా బీహార్ నుంచి కూలీలు ఎడపల్లి మండలానికి చేరుకున్నారు. చాలామంది రైతులు బీహార్ కూలీలతో నాట్లు వేయిస్తున్నారు. పంట చేతికొచ్చే దశలో చెడగొట్టు వానలతో నష్టపోయే ప్రమాదం ఉన్నందున రైతులు నారును ముందుగానే సిద్ధం చేసుకుని నాట్లు వేయిస్తున్నారు.

ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షలకు పెంపు

- **డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ శోభారాణి**

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
పేదలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దీనిని అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఉందని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ శోభారాణి అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వైద్యసాయం రూ.10 లక్షలకు పెంపు కార్యక్రమాన్ని ఆర్డీఓ మన్నె ప్రభాకర్ వైద్యులు డాక్టర్ శ్రావణ్, అనిత, మతమల్ ఆరోగ్య హెల్త్ సెంటర్ వైద్యుడు శరత్ కుమార్ అదేవిధంగా ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ శోభ రాణి మాట్లాడుతూ.. రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ సెంటర్ లాంఛనంగా రాష్ట్ర రాజధానిలోని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారని, దానికి అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సదుపాయం పథకం ద్వారా ఇంతకుముందు ఐదులక్షల వరకు వైద్య సహాయం ఆరోగ్య బీమా ఉండేదని, దానిని కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం రూ.10 లక్షల వరకు ఆరోగ్య బీమా వైద్య సదుపాయం ప్రజలకు అందుబాటులోకి తేవడం శుభపరిమాణమమని చెప్పారు. రాష్ట్రంలోని నిరుపేదల వైద్యం ఖర్చులకు డబ్బులు లేని నిస్సహాయులు ఈ పథకం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యాన్ని పొందవచ్చని అన్నారు. ఈ పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఉచిత వైద్యం, భోజనం, రవాణా సౌకర్యం అందించనున్నట్టు వివరించారు. ఈ పథకం గురించి ఆరోగ్య సిబ్బంది విస్తృతంగా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ ఎంపీపీ రాజ్‌దాస్, లింగంపేట్ జడ్పీటీసి సభ్యురాలు శ్రీలత సంతోష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసిలు గయాజుద్దీన్, సామెల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి విద్యాసాగర్, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న లక్ష్మణ్, పార్టీ నాయకులు కురుమ సాయిబాబా, కృష్ణారెడ్డి, విద్యాసాగర్, ఓంకార్ నాయక్, అరుణ, శ్రీనివాస్‌రెడ్డి, రఫీయోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


ఆరోగ్య శ్రీ పథకం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నరసింగరావు సేవలు మర్చిపోలేనివి

- **టీడబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కృష్ణమాచారి**


నర్సింగరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కామారెడ్డి
నరసింగరావు సేవలు మర్చిపోలేనివని టీడబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు కృష్ణమాచారి తెఇపారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, హెచ్‌యుజే మాజీ కార్యదర్శి నర్సింగరావు మృతి పట్ల కామారెడ్డి టీడబ్ల్యూజెఎఫ్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ.. ఇటీవల మృతిచెందిన స్వర్గీయ ఎర్రం నర్సింగ్‌రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుండి గత కొన్ని సంవత్సరాలుగా ఫెడరేషన్‌కు ఎనలేని సేవలందించారన్నారు. రాష్ట్రంలో ఏ జర్నలిస్టుకు ఎలాంటి ఆపద వచ్చినా, ఆయనను కలవడానికి వెళ్లిన ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలను పరిష్కరించే వారని తెలిపారు. అలాంటి వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం దురదృష్టకరమన్నారు. జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులు మారడానికి కారణం గత ప్రభుత్వం జర్నలిస్టులను పట్టించుకోకపోవడమే అన్నారు. ప్రతిరోజు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటూ వార్తలను సేకరిస్తూ ప్రచురిస్తున్న విలేకరులను ప్రస్తుతం కొలువుదీరిన ప్రభుత్వమైనా జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు. ఇప్పటివరకు మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను గుర్తించి వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సిద్ధ గౌడ్, కార్యదర్శి బొక్కల వేణు, ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ప్రవీణ్‌గౌడ్, కోకన్వీనర్ బాలాజీ, ఉపాధ్యక్షుడు కర్నాకర్, కోశాధికారి పట్నం నర్సింలు, ఉపాధ్యక్షుడు దశరథం, కార్యవర్గ సభ్యులు భాస్కర్, సభ్యులు మోహన్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

- **ఉపాధిహామీ పనులపై చర్చ**


ఉపాధి పనులపై సమావేశం

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని 15వ విడత గ్రామసభలకు, ఆయా గ్రామాలలో గ్రామ సభలను ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించినట్టు డిఆర్పి సంతోష్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని బాగేపల్లి గ్రామంలో సర్పంచ్ పాముల సాయిలు అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. గత సంవత్సర కాలంలో ఉపాధిహామీ పనులపై చర్చించారు. మండలంలోని కందకుర్తి, వీరన్నగుట్ట గ్రామాలలో సైతం గ్రామసభలను నిర్వహించారు. గ్రామంలో జరిగిన పనులపై చర్చించి లోటుపాట్లను సరిచేసినట్టు డిఆర్పి పేర్కొన్నారు. ఉపాధి హామీ డబ్బులు రావడం లేదని కూలీలు ఆయన దృష్టికి తీసుకురావడంతో పోస్ట్ ఆఫీస్‌లలో స్టేట్మెంట్ తీసుకుంటే డబ్బులు వచ్చాయో లేదో తెలుస్తాయని వారన్నారు. కార్యక్రమంలో ఏపీఓ రమణ, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, క్షేత్ర సహాయకులు గోపి, తనిఖీ బృందం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బస్సు ప్రయాణం.. గొప్ప వరం

- **ఎల్లారెడ్డిలో జెండా ఊపి ప్రారంభించిన ఆర్డీవో ప్రభాకర్**

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఉచిత బస్సు ప్రయాణం.. గొప్ప వరమని ఆర్డీవో ప్రభాకర్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆదివారం ఎల్లారెడ్డి తహశీల్దార్ కార్యాలయం వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పించిందని ఈ సౌకర్యం మహిళ లోకానికి గొప్ప వరమని తెలిపారు. ఈ ప్రాంతంలోని బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు వయస్సుతో నిమిత్తం లేకుండా రాష్ట్రంలో ఎక్కడైనా టీఎస్ ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచితంగానే ప్రయాణించవచ్చన్నారు. అందుకుగానూ మహిళలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు చూపించాల్సి ఉంటుందని వివరించారు. మహిళలకు ప్రాయాణ ఖర్చుల భారం తగ్గించేందుకు ఈ సౌకర్యం ఉపయోగపడుతుందన్నారు. ప్రతి మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ శోభారాణి, లింగంపేట్ జడ్పీటిసి శ్రీలత సంతోష్‌రెడ్డి, మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ మంచిర్యాల మహేశ్వరి, నాగిరెడ్డిపేట్ ఎంపీపీ రాజ్‌దాస్, మాజీ జెడ్పీటిసిలు గయాజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్న లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఎల్లారెడ్డి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, కురుమ సాయిబాబా, శ్రీనివా స్‌రెడ్డి, అరుణ, ఓంకార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న పలువురు

ఒకచోట డంపింగ్.. మరోచోటుకు తరలింపు

- **జోరుగా ఇసుక దందా**
- **పట్టించుకోని సంబంధిత శాఖల అధికారులు**
- **లక్షల్లో అక్రమ సంపాదన**


డంప్ చేసిన ఇసుక

నవతెలంగాణ-మద్నూర్
అక్రమార్కులు ఇసుకను ఒకచోట డంపింగ్ చేసి.. దానిని మరోచోటుకు తరలిస్తున్నారు. తద్వారా లక్షల్లో అక్రమంగా సంపాదిస్తున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు.

మండలంలోని చిన్నశక్కర్గ గ్రామ శివారు ఇసుక దందాకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇసుక డంపింగులు చేస్తూ అడ్డు అదుపు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా ఇక్కడి నుంచి మహారాష్ట్రకు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఇంత బహిరంగంగా అక్రమ ఇసుక దందా కొనసాగుతుంటే సంబంధిత శాఖల అధికారులు నిద్రావస్థలోనే ఉండటంతో మండల ప్రజల్లో అధికారుల పనితీరుపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఇసుక డంపింగ్‌లు చిన్నశక్కర్గ గ్రామ శివారు ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ కుప్పలు కుప్పలుగా కనిపిస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన డోంగ్లి మండల మంజీరా నది నుంచి ఈ అక్రమ ఇసుక దందా యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం పట్ల అధికారుల పనితీరుపై మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

భూదాతను మరువలేం


కార్యక్రమంలో మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ వ్యాపారవేత్త, రాంప్రసాద్ హినాని విద్యా, వైద్యం అవసరాలకు స్థలాలు అందజేసిన భూదాతను మద్నూర్ గ్రామప్రజలు ఎల్లవేళలా మరువలేరని సర్పంచ్ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ హినాని కుటుంబీకులైన లక్ష్మి కాంత్ హినాని, గోవింద్ ఇనాని మాట్లాడుతూ మద్నూర్ గ్రామ అభివృద్ధికి ప్రజల అవసరాలకు తగిన సహాయ సహకారాలు అందించడానికి తమ వంతు కృషి ఎల్లవేళలా ఉంటుందని హామీనిచ్చారు. రాంప్రసాద్ హినాని జయంతి వేడుకలను ఆదివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో రాంప్రసాద్ హినాని కుటుంబానికి చెందిన లక్ష్మికాంత్ హినాని గోవింద్ హినాని పాల్గొన్నారు. పాత బస్టాండ్ సమీపంలో గల రాంప్రసాద్ హినాని విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ విట్టల్, మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షులు డాక్టర్ విజయ్, గ్రామపెద్దలు రమేష్ సెట్, తమ్మివార్ గోవింద్ సెట్, పప్పు సెట్, గోపాల్ సెట్, మోదన సురేష్ సెట్, కృష్ణ పటేల్, పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

అధైర్యపడకండి.. అండగా ఉంటా

- **ప్రజా సమస్యలపై పోరాడుదాం**
- **కార్యకర్తల సమావేశంలో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే**


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్
అధైర్యపడకండి.. తాను అండగా ఉంటానని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు షిండే తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుదామని వివరించారు. ఆదివారం మండల కేంద్రంలోని గురు ఫంక్షన్ హాల్‌లో మద్నూర్, డోంగ్లి, జుక్కల్ మూడు మండలాల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షిండే మాట్లాడారు.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలు అమలయ్యే విధంగా ప్రజలకు అండగా నిలుద్దామని పిలుపు నిచ్చారు. పార్టీ పట్ల అందరూ కలిసికట్టుగా పనిచ యాలని, ప్రజాసమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తూ ఉద్యమించాలని పిలు పునిచ్చారు. కార్యక ర్తలకు అన్యాయం జరగ కుండా తాను అండగా ఉంటానని హామీ నిచ్చారు. సమా వేశంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆయేషా ఫాతిమా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ

నవతెలంగాణ-బోధన్
బోధన్ నియోజకవర్గంలో గతంలో నిర్వహించిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న వారికి ఆదివారం బోధన్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ నివాసంలో ఆయేషా ఫాతిమా వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లను ఆయేషా ఫాతిమా ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆయేషా ఫాతిమా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆదివారం నిర్వహించిన డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ కార్యక్రమంలో 3500 మంది యువతీ యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌లను అందించినట్టు వివరించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ రజిత యాదవ్, పోచారం ఎంపీటీసీ పద్మ తదితరులు పాల్గొన్నారు.


డ్రైవింగ్ లైసెన్స్‌లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాజకీయాలకు అతీతంగా సంఘాలు ఉండాలి

- **మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు**

నవతెలంగాణ-బోధన్
నేటి సమాజంలో రాజకీయాలకు అతీతంగా సంఘాలు పనిచేయాలని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం బోధన్ శివారులోని కమ్మ సంఘం రజతోత్సవాల ముగింపు వేడుకలకు ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మ సంఘం రజతోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమని నిర్వహకులను అభినందించారు. సంఘం సభ్యులు, సంఘం ప్రజలు ఒక చోటికి చేరి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. కుల సంఘాలు రాజకీయాలకు అంటగట్టి చేయవద్దని, వాటికి అతీతంగా సంఘాలను నిర్వహించాలన్నారు. తన అభివృద్ధికి సంఘం ప్రజలే కారణమని అందుకే తనకు రాజకీయంగా పేరుందని అన్నారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని అన్నారు. దేశ రాజకీయాలలో ఎంతో గొప్ప గుర్తింపు తెచ్చుకున్న మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రజలకు చేసిన సేవతోనే పేరు సాధించారని తెలిపారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాజకీయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి కానీ రాజకీయాలు చేయవద్దని సూచించారు. రాజకీయాలను శాసించేది ప్రజలేనని, అధికారం ఎవరి సొత్తు కాదన్నారు. సమాజం సంఘం అభివృద్ధికి ముందుండి కృషి చేయాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత కార్యక్రమాలు నిర్వహించి సంఘం పేరు ప్రతిష్టలు నిలపాలన్నారు. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో బతుకుతారని అవమానాలు చేస్తే సహించరని ఎంతటి వారినైనా ఎదిరిస్తారని పేర్కొన్నారు. అనంతరం సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. రజతోత్సవ కార్యక్రమాల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్ ఆదినారాయణ, ఐఏఎస్ అకాడమీ నిర్వాహకులు మల్లవరపు బాల లత, కమ్మ సంఘం ప్రతినిధులు శివన్నారాయణ ,రాజశేఖర్, ప్రముఖ సినీ నటులు కోటేశ్వరరావు, హరినాథ్, చక్రధర్ సంఘ ప్రజలు పాల్గొన్నారు.



మాజీ మంత్రి దంపతులకు సన్మానం

ఎన్ఎంఎస్ పరీక్షకు 8 మంది గైర్హాజరు

నవతెలంగాణ-బోధన్
నేషనల్ మెరిట్ కం స్కాలర్‌షిప్ అర్హతకై ఆదివారం బోధన్ పట్టణంలో నిర్వహించిన అర్హత పరీక్షకు 8 మంది గైర్హాజరయ్యారని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ బాలచంద్రం తెలిపారు.

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెసి) రాకాసిపేట్ హైస్కూల్‌లో నిర్వహించిన పరీక్ష కేంద్రంలో 164 మంది విద్యార్థులకు గాను, 154 మంది విద్యార్థులు హాజరయ్యారని, వారిలో 8 మంది గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.

బెదిరింపులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న బాధితుడు

నవతెలంగాణ-బోధన్
బోధన్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ యాదవ్ తనకు కుమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన దొడ్ల రవీందర్‌రెడ్డి అనే వ్యక్తి నుంచి అర్ధరాత్రి వేళ బెదిరింపు ఫోన్‌కాల్స్ వచ్చినట్లు ఆరోపిస్తూ ఆదివారం బోధన్ పట్టణ సిఐ వీరయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గాండ్ల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ కుమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన దొడ్ల రవీందర్‌రెడ్డి అనే వ్యక్తి తనను అర్ధరాత్రి వేళ ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడ్డాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఎందుకు సపోర్ట్ చేశావని, నీ అంతు చూస్తాం అంటూ బెదిరించినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతని వల్ల తన కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారని అతని నుంచి తనకు ప్రాణహాని ఉందని ఆ వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని రవీందర్ యాదవ్ ఫిర్యాదు చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
సోమవారం | డిసెంబర్ 11, 2023 | www.navatelangana.com

ఘనంగా బోనాల పండుగ



నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో ఆదివారం ముత్యాలమ్మ, పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకొని గ్రామప్రజలు పెద్ద ఎత్తున బోనాల పండుగను నిర్వహించారు. వారు డప్పు వాయిద్యాలతో శోభాయాత్రను నిర్వహిస్తూ ముత్యాలమ్మ, పెద్దమ్మతల్లి గ్రామ దేవతలను ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్త గ్రూప్ పరీక్షల నిర్వహణ



నవతెలంగాణ-మాచారెడ్డి

కేజీవీబీ మాచారెడ్డి పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు రక్త గ్రూప్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు సత్యం మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతి ఒక్కరూ తమ రక్త గ్రూపును తెలుసుకొని ఉండాలని తద్వార భవిష్యత్తులో అవసరానికి రక్తాన్ని దానం చేయడానికి రక్తాన్ని స్వీకరించడానికి కానీ జరిగే సందర్భంలో ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా చక్కటి ఆరోగ్యాన్ని పెంపొందించుకొని శ్రద్ధగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రాజనర్సింహారెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ నాగభూషణం, ఫస్ట్ అసిస్టెంట్ గవర్నర్ ధనుంజయ, సభ్యులు కృష్ణ హరి, కృష్ణమూర్తి, రమణ, పాఠశాల ప్రిన్సిపాల్ మైసకల, ఏఎస్ఎం రేఖాక సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

- కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటా
- ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



ఆరోగ్యశ్రీ పథకం బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని అమలు చేస్తామని, రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన దలైందని, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్ శివారులోని అమృత గార్డెన్ ఫంక్షన్ హాల్ లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రిబ్బన్ కట్ చేసి బ్రోచర్లను వైద్యదికారులతో కలిసి లంఛనంగా ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ.. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదలు, నిరుపేదలను దృష్టి లో ఉంచుకొని 2 లక్షలతో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇదే కాకుండా 108,104 లను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రవేశ పెట్టి కార్పొరేట్ ఆసుపత్రులకు చికిత్సలు చేయించుకునేలా చూశారని అన్నారు. 2014 లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం అరోగ్య శ్రీ నుండి 5 లక్షల వరకు కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం చేసుకోవచ్చని తెలిపి డబ్బులు ఇవ్వకుండా పథకాన్ని నీరుగార్చిందని వివరించారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు పథకాలు అమలు చేసి గతంలో 300వందల వరకే ఉన్న జబ్బులను 10లక్షలకు పెంచి 1600వందల జబ్బులకు కార్పొరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశించారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు కొలువ దిరిన వేళ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిజామాబాదు రూరల్ నియోజక వర్గం అభివృద్ధికి తాను కృషి చేస్తానన్నారు. కేసీఆర్ చేస్తున్న అవినీతిని సహించలేక తన మూడుఏళ్ల ఎమ్మెల్సీ పదవిని త్రునప్రాయంగా ముందుగానే వదిలివేసి ప్రతి పక్షపాత్ర పోషించానని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో అందరి సహకారంతో ఎల్ల వేళల అందుబాటులో ఉంటానని తెలిపారు. తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి రాష్ట్రంలో తొమ్మిదేండ్లు నియంత పాలన సాగిందని, ఇక నుంచి ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం ఏర్పడ్డ రెండు రోజులలోనే రెండు గ్యారెంటీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పలా కాపాడు కుంటానని, త్వరలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా నుండి కాంగ్రెస్ ఎంపి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందే విధంగా చూస్తామన్నారు. బావ బామ్మర్దుల గొడవ జరుగుతుందని బావ హరీష్ రావు బిజెపిలో చేరుతారని, కేటీఆర్ అమెరికాకు వెళ్లి పోతారని డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. నియోజకవర్గాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపే విధంగా ప్రత్యేక కృషి చేస్తానని, అందరి సహాయ సహకారాలతో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని, పరిశ్రమలు ఇతరత్రా వచ్చే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు చూపిన ఆధారభిమానాలు జీవితంలో మరిచిపోనని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని భూపతిరెడ్డి అన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాహెర్ బిన్ హందాన్, నాగేష్ రెడ్డి, ఇమ్మడి గోపి,పోలసాని శ్రీనివాస్,మోత్కురి నవీన్ గౌడ్, అమృత పూర్ గంగాధర్, మునిపల్లి సాయరెడ్డి,ముప్ప గంగారెడ్డి, శేఖర్ గౌడ్,గాడిల రాములు, కంచేట్టి గంగాధర్, డాక్టర్ శాదుల్లా, తరచంద్ నాయక్, శ్యాంసన్, డాక్టర్ శ్రీనివాస్, బైరయ్య, ఎల్ఐసి గంగాధర్, గుట్ట గంగాధర్, సంతోష్ రెడ్డి, సుదకర్, దర్మగౌడ్, బల్ రాం నాయక్,బల్ రాజ్, చెలిమెల నర్సయ్య, దత్తు, డాక్టర్ జాహుర్, తోపాటు మహిళలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

- రక్తదానానికి ఆరోగ్య వంతులైన అందరూ ముందుకు రావాలి
- డాక్టర్ బాలు



మాట్లాడుతున్న బాలు

నవతెలంగాణ-కామారెడ్డి

తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదామని, అందుకు రక్తదానానికి ఆరోగ్య వంతులైన అందరూ ముందుకు రావాలని కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్ అన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 14న గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 02 గంటల వరకు కర్షక్ బిఈడీ కళాశాలలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో 3500 మంది చిన్నారులు ఉన్నారని వారికి ప్రతి 15 నుండి 20 రోజులకు ఒకసారి రక్త మార్పిడి చేసుకోవాల్సి ఉంటుందని, ప్రస్తుతం రక్తనిధి కేంద్రంలో రక్త నిలువలు లేకపోవడంతో చిన్నారులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని నిర్వాహకులు తెలియజేయడంతో చిన్నారుల ప్రాణాలను కాపాడాలనే మంచి సంకల్పంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గడచిన సంవత్సరం కాలంలోనే 1650 యూనిట్ల రక్తాన్ని చిన్నారుల కోసం ఇచ్చామని, కామారెడ్డి జిల్లా రక్తదాతలంటే తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని ఈ రక్తదాన శిబిరానికి పెద్ద ఎత్తున రక్తదాతలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. రక్తదానం చేసిన వారికి ప్రశంసపత్రాన్ని అందజేయనున్నట్టు వివరించారు. మరిన్ని వివరాలకు 9492874006 నెంబర్‌ను సంప్రదించాలని అన్నారు. కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు జమీల్ హైమద్, డాక్టర్ పుట్ల అనిల్, కిరణ్, సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్, రమణ పాల్గొన్నారు.

కార్యకర్తల ఆశయాలను ముందుకు తీసుకెళ్తా

- జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-పిట్లం

ప్రతి కార్యకర్త ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు. ఆదివారం మండలంలోని సాయిగార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి కార్యకర్త పడ్డ కష్టం ఊరికే పోదని వారందరికీ సేవ చేసి రుణం తీర్చుకుని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తానన్నారు. నా విజయం కార్యకర్తలకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సోనియా, రాహుల్ నాయకత్వంలో ప్రతి ఒక్కరూ ధైర్యంగా, తలెత్తుకుని ముందుకు సాగాలన్నారు. గత 15 సంవత్సరాలుగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంతో ఒడిదొడుకుల పాలయ్యారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కంటే ముందు కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలుగా కొనసాగిన మన నాయకుడు గంగారాం తల్లి పాలు తాగి రొమ్ము మీద గుద్దినట్లు పార్టీకి అన్యాయం చేశాడని విమర్శించారు. ఎవరెన్ని కుతంత్రాలు, కుట్రలు చేసినా చివరకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని కొనియాడారు. అధికారం చేపట్టిన రెండు రోజులలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహాలక్ష్మి పథకంతో పాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారని చెప్పారు. త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించేలా ప్రతి ఒక్కరూ సాయాశక్తులా కృషి చేయాలని అన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మికాంతారావు

మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..

మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ప్రయాణ పథకాన్ని బాన్సువాడ డిఎం సరితా దేవితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పేదలందరికీ కార్పొరేట్ వైద్యం అందించేందుకు చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా సహాయాన్ని రూ.10లక్షలకు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఎంపిక చేసిన ఆసుపత్రులలో వైద్యం అందించే దిశగా ప్రభుత్వ చర్యలలో భాగంగా మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారు.

అభిమాన నాయకుడికి ఘన స్వాగతం..

జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన తోట లక్ష్మీకాంతారావు మొదటిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబాబా టెంపుల్లో పూజలు నిర్వహించిన అనంతరం పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో అంబేద్కర్ చౌరస్తా చేరుకోగా.. నాయకులు, కార్యకర్తలు గజమాలలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు జంబిగే హన్మాండ్లు, టౌన్ అధ్యక్షులు చిప్ప శివ, సీనియర్ నాయకులు బొడ్ల రాజు, మోహన్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్, సూరత్ వంత్‌రెడ్డి, నిజాంసాగర్, పెద్దకొడప్‌గల్ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భవనాలున్నా.. నిరుపయోగమే

- ప్రారంభించినా ఉపయోగించుకోని వైనం
- ఖాళీ ప్రదేశంలోనే సంత నిర్వహణ

నవతెలంగాణ-ఎడపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎడపల్లి మండల అభివృద్ధి కొరకు సుమారు రూ.30 కోట్లను మంజూరు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఎడపల్లిలో మినీ స్టేడియం, రైతు వేదికలు, కళ్యాణ మండపం, పశువైద్యశాల, గ్రంథాలయ నిర్మాణ పనులు పూర్తయి అధికారికంగా మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ లాంఛనంగా ప్రారంభించారు. ఇదిలా ఉండగా.. ప్రతి మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించే వారంతపు సంతలోని చిరు వ్యాపారుల సౌకర్యం మేరకు సుమారు రూ.50 లక్షలతో పాటు చేపలు విక్రయించే గంగపుత్రుల కొరకు మరో 50 లక్షల రూపాయలను వెచ్చించి కోటి రూపాయలతో వేరువేరుగా భవనాలను నిర్మించారు. చేపల మార్కెట్ భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు వెచ్చించి భవన పనులు సైతం పూర్తయ్యాయి. అటు వారాంతపు సంత, ఇటు చేపల మార్కెట్‌ను మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ ఈ మధ్యకాలంలోనే ప్రారంభించారు. అయినప్పటికీ చిరు వ్యాపారులు మార్కెట్ షెడ్డులో కూరగాయల విక్రయాలు జరుపకుండా ఆరు బయట నేల మీదనే విక్రయిస్తున్నారు. అలాగే చేపలు విక్రయించే గంగపుత్రులు భవనం ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ మురికి కాల్వ పక్కన చేపలు విక్రయాలతో పాటు మాంసం విక్రయాలను కొనసాగిస్తున్నారు. చిరు వ్యాపారులు వర్షాకాలంలో ఇబ్బందులు పడకుండా, ఎండాకాలంలో ఎండనుంచి రక్షణ కల్పించేందుకు అప్పటి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అటు చేపల మార్కెట్ ఇటు వార సంతా షెడ్డు నిర్మించినప్పటికీ చిరు వ్యాపారులు వాటిని ఉపయోగించుకోకపోవడం లేదు. కోటి రూపాయలు వెచ్చించి వ్యాపారుల కొరకు నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా చిరు వ్యాపారులు వారంతపు సంత రోజు షెడ్డులో క్రయవిక్రయాలు జరుపుకోవాలని, చేపలు విక్రయించే గంగ పుత్రులు సైతం చేపల మార్కెట్‌ను కూడా సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి మండల వాసులు కోరుతున్నారు.



భవనమున్నా.. బయటే చేపలు విక్రయిస్తున్న దృశ్యం

మహాలక్ష్మి పథకం ఉచిత బస్‌ను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే



ఉచిత బస్ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ నగరంలోని ఆర్టిసి బస్ స్టాండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకాన్ని అధికారులతో అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్యనారాయణ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ స్కీంని ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వం లాగా కాకుండ నిరంతరం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఆర్టీసీ అధికారులు, ప్రజలకు సహకరించాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. భవిష్యత్తులో ఆర్టిసికి ఎటువంటి సహాయ సహకారం ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి నిధులు తీసుకొస్తానని తెలిపారు. కొద్దీ సేపు నగరంలో మహిళా మణులకు ఉచిత టికెట్ అందచేసి ఎమ్మెల్యే టికెట్ తీసుకోని నగరంలో బస్‌లో పర్యటించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సాయ్యన్న, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

తుఫానుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణ-బోధన్

తుఫానుతో తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం బోధన్ పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల తుఫానుతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు నీటి పాలయిందని, తుఫాను తాకిడికి ధాన్యం తడిసి మొలకెత్తాయని అన్నారు. తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా రైస్‌మిల్ యజమానులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విక్రయించిన ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో తక్షణమే జమ అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం యాసంగి, వానకాలం పంటలకు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి పదివేల చొప్పున ఇస్తామని చెప్పి రైతులకు ఇవ్వలేదని అన్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ నిజామాబాద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, కల్తీ విత్తనాలు లేకుండా చూడాలని, విక్రయించని ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్ అప్పా, ఉపాధ్యక్షులు టి.భూమన్న, దేవేందర్‌సింగ్, జిల్లా కోశాధికారి లక్ష్మణ్, సభ్యులు నాగలక్ష్మి, గణపతి, విజయ, పద్మ ముత్తన్న, సుశీల, వీరమణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పల్లపు వెంకటేష్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ రెడ్డి



మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-ఏర్గట్ల

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బద్దం పెద్ద సంఘంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమావేశాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడారు. నేను ఓడినా ప్రజాల్లోనే మమేకమై ఉంటానని, నా దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని,దాని కోసం ప్రజా నిలయంలో ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు ప్రజా సమస్యలు తీసుకునేందుకు త్వరలో ఒక మనిషిని ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందరికి అందేలా కృషిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని, చేయూత పథకం ద్వారా రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు ఉచిత వైద్యం పథకాలు ప్రారంభమయ్యాయని అన్నారు. అలాగే 100 రోజుల లోపల ప్రభుత్వం ఆరు గ్యారంటీలను మొత్తంగా అమలు పరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, పార్టీ మండలాధ్యక్షులు సోమా దేవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్,, నాయకులు గడ్డం జీవన్,రేండ్ల రాజారెడ్డి, శివన్నోళ్ళ రాజు,ముస్కు మోహన్, మునీర్,జింక అనిల్,బద్దం లింగారెడ్డి, దండేవోయిన సాయి కుమార్, బెజ్జారం భాను, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్డీవో రాజాగౌడ్

నవతెలంగాణ-బోధన్

రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ సూచించారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో ప్రభుత్వం అమలు చేసే రెండు గ్యారంటీ పథకాలు నేడు ప్రారంభించినట్టు తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించారని అన్నారు. ఈ పథకంతో తొలిరోజే బోధన్ డిపోలో 13వేల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యం సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఉచిత బస్సు కార్యక్రమంతో ఉద్యోగ, కార్మిక సంఘం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. అలాగే చేయూత పథకంలో భాగంగా ప్రభుత్వం ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పించిందని దానిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలు రోగాలతో ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మానవత దృక్పథంతో ఆదరించాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందలేదని, దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా నగదు రహిత ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని, కావున ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంలో భాగంగా ఆమె బోధన్ హాస్పిటల్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మహిళలతో కలిసి ప్రయాణించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రహీం, మున్సిపల్ కమిషనర్ కమార్ అహ్మద్, బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్, ఉప వైద్యాధికారి సమత, తహసీల్దార్ గంగాధర్, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, చందు, కాంగ్రెస్ నాయకులు గంగాశంకర్, పాషా మోహినుద్దీన్, హరికథ చారి, కలీం తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు నాయక్ ఆదివారం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం ఎంపీపీ భదవత్ రమేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి ప్రభుత్వ శాఖల అధికారులు నివేదికలతో సమయానుసారం హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు హాజరు కావాలని ఎంపిడిఓ రాములు నాయక్ కోరారు. జనవరి 31తో సర్పంచుల పదవీకాలం పూర్తి కావస్తున్న నేపథ్యంలో ఈ సర్వసభ్య సమావేశం వారికి చిట్టచివరిది కానుంది. ఈ సమావేశంలోనైనా మండలంలోని సమస్యలు పరిష్కారానికి చర్చకు వస్తాయా.. లేదా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత సర్వసభ్య సమావేశం సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఎలాంటి సమస్యలు పరిష్కారం లభించలేదు.

కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి నియోజకవర్గం ప్రజల సంక్షేమానికి, అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని కామారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం, ఆర్టీసీ బస్టాండ్‌లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కామారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయలతో రోగులకు ఉచితంగా వైద్య సదుపాయాలు కల్పిస్తుందని వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళాలకు ఉచితంగా బస్సు ప్రయాణం సౌకర్యం ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, ఎంపీపీ శారదా నాగరాజు, సర్పంచ్ అంజలి, జిల్లా వైద్యాధికారి లక్ష్మన్‌సింగ్, తహసీల్దార్ సంజయ్ రావు, ఎంపీడీఓ చిన్నారెడ్డి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే